వరంగల్ జూన్ 29 : స్థానిక సమరానికి అధికార కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతోంది. ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా సత్తా చాటి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యకర్తలను పార్టీ పెద్దలు అప్రమత్తం చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏఐసీసీ పరిశీలకులు ఎమ్మెల్యేలతో కలిసి సమావేశాలు నిర్వహిస్తున్నారు. 90 శాతానికి పైగా స్థానాల్లో పార్టీ జెండా ఎగురవేయాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలో 14 మండలాలు, ఒక మున్సిపల్ కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలు ఉన్నాయి. 266 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ఏదాదిన్నర క్రితం ముగియగా, మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాల పదవీ కాలం ఏడాది క్రితం ముగిసింది. మున్సిపాలిటీల పాలక వర్గాల పదవీ కాలం ఈ ఏడాది జనవరి నెలాఖరులో ముగిసింది. అన్నింటి లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్నది. బీసీ రిజర్వేషన్ల వ్యవహారం ఎటూ తేలకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అడుగులు ముందుకు పడడం లేదు. బీసీ కులగుణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి పంపించింది.


# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

## వరంగల్

సోమవారం 30-06-2025 పేజీలు : 7


# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

7 లో..



- క్షేత్రస్థాయిలో కేడర్‌ను అప్రమత్తం చేస్తున్న అధిష్ఠానం - నియోజకవర్గాల వారీగా మొదలైన సమావేశాలు
- గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామంటున్న పార్టీ - ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం

# గత ఎన్నికల్లో 70 కోట్లు ఖర్చు పెట్టా

- నాకు 500 ఎకరాల భూమి ఉంది - ఎన్నికల కోసం 16 ఎకరాలు అమ్మాను
- నాకు ఉన్నత వర్గాలతోనే పోటీ: కొండా మురళి

**వరంగల్ సిటీ, జూన్ 29 :** ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్లో వర్గపోరు ముదురుతోంది. మంత్రి కొండా సురేఖ దంపతులు ఒకవైపు.. మిగతా పార్టీ ఎమ్మెల్యేలు మరోవైపు.. పరస్పర వ్యాఖ్యలతో రాజకీయం మరింత వేడెక్కుతోంది. గత ఎన్నికల్లో తాము రూ. 70 కోట్లు ఖర్చు పెట్టామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చెప్పారు. ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన ఓ



కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తాను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోనని, తనకు 500 ఎకరాల భూమి ఉందని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల కోసం 16 ఎకరాలు అమ్మానని తెలిపారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉన్నత వర్గాలతోనే పోటీపడ్డానని చెప్పారు. మొత్తానికి వరంగల్ కాంగ్రెస్ రాజకీయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఫర్టిలైజర్ యజమాని పై కేసు నమోదు



3 లో..

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలి

**మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**



**రాయపర్తి, జూన్ 29,ప్రజాజ్యోతిః** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేడీ గజేందర్ రెడ్డి, యువజన నాయకులు ఐత ప్రవీణ్, పాడిచర్ల రాకేశ్,మైలారం గ్రామానికి చెందిన మండల మాజీ ఎంపీపీ గుగులోత్ విజయ కాంగ్రెస్ పార్టీ నీ వీడి మాజీ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర అసంతృప్తితో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లో చేరారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల హామీలతో గద్దెనెక్కి%శీ%దని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ఓడించాలని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోసా పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,లేతకుల మధుకర్ రెడ్డి,కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం, చందు నాయక్, ఉల్లేంగుల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పరకాల, జూన్ 29, ప్రజా జ్యోతిః**నడికూడ మండలం పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో 2007 బి08 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దీపక్, మౌనిక గతంలో మరణించినందున వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. 17 సంవత్సరాల తర్వాత జరిగిన ఈ సమావేశంలో అప్పటి పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరే బిక్షపతి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని వృత్తిలో ఉన్న గౌరవం మరేవృత్తిలో లేదన్నారు. 2007 బి 08 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడడం అభినందనీయం అన్నారు. కలిసివుంటే కలదు సుఖమని విద్యార్థులందరూ ఒకరి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ పాఠశాల గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి టీచర్లను పూర్వ విద్యార్థులు శాలువా మేమంటో లతో సన్మానించారు. ఆటలు పాటలుతో కార్యక్రమము సందడిగా సాగింది. అప్పటి టీచర్లు ఎక్కటి దేవేందర్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, ఇనుగాల కవిత, రాజ్య లక్ష్మి, వసంత రాణి, ఎం.రామయ్య, అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, సాంబయ్య. పూర్వ విద్యార్థులు శివ కృష్ణ, శిరీష ,మౌనిక, ముత్యం రావు, ప్రవీణ్, శ్రీవీణ, చైతన్య, మాధురి, ఆరిఫ్, హరీష్, అన్వర్, కర్ణాకర్, అఫ్రోజ్, వెంకటేష్, నవీన, ఊహా, సవిత పాల్గొన్నారు.

# యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**-యువతకు క్రికెట్ కిట్లు అందజేత**



**రాయపర్తి,జూన్ 29,ప్రజాజ్యోతిః** మండలంలోని జగన్నాధపల్లి, ఊకల్, గ్రామంలోని యువకులకు ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై మక్కువ చూపాలని అన్నారు.క్రీడలతో స్నేహ భావం పెరుగుతుందని అన్నారు. అనంతరం మండలంలోని సూర్య తండా,ఏకె తండా గ్రామాలలో ఇటీవల అనారోగ్యాలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగా రెడ్డి,మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,భాషబోయిన సుధాకర్, కుందూరు యాదగిరి రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత రవి, చందు లక్ష్మన్, ఉబ్బని మధు, ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్,దికొండ సంతోష్, కందుకూరి సమ్మయ్య, అద్దూరి కుమార్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల కోర్టు ఏజిపి గా మేరుగు శ్రీనివాస్ నియామకం



**హనుమకొండ, జూన్ 29(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా పరకాల ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజిపి)గా న్యాయవాది మెరుగు శ్రీనివాస్ నియమితులైనారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ న్యాయ శాసన జస్టిస్ వ్యవహారాల కార్యదర్శి ఆర్ తిరుపతి మెరుగు శ్రీనివాస్ ను ఏజీపీ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. మేరుగు శ్రీనివాస్ గత 25 సంవత్సరాల నుండి న్యాయవాది వృత్తిలో కొనసాగుతున్నాడు. పరకాల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిగా కొనసాగి ఆ పదవులకు వన్నెతెచ్చాడు. ప్రముఖ సీనియర్ న్యాయవాది ఏరుకొండ జయశంకర్ వద్ద జూనియర్ న్యాయవాది గా పనిచేసి ఆ తర్వాత సొంతంగా సివిల్ క్రిమినల్ కేసులను వాదించి స్థానిక ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నాడు. ఈ సందర్భంగా ఆయనను పలువురు న్యాయవాదులు, పుర ప్రముఖులు కలిసి ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏజీపీ గా నియమితులైన శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియమాకానికి ప్రత్యేక చొరవ చూపిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. పరకాల న్యాయస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున తన వాదనలు వినిపించి ప్రజల ఆదరాభిమానాలు చూరగుంటానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి. 29వ మహాజన సభ





**వరంగల్ సిటీ, జూన్ 29(ప్రజాజ్యోతి):** వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ 29వ మహాజనసభ వార్షికోత్సవం సమావేశాన్ని ఆదివారం నగరంలోని దేశాయిపేట రోడ్డులో గల కేఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలకవర్గం సభ్యులు వార్షిక నివేదికలను సభ్యులకు ప్రవేశపెట్టారు. అనంతరం చైర్మన్ ప్రదీప్ కుమార్ రావు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు 14.34శాతం వృద్ధితో డిపాజిట్లు రూ.219.20 కోట్లకు చేరినవి. రుణాల మంజూరు లో 13.20శాతం వృద్ధిలో రూ.154.13 కోట్లకు చేరి మొత్తము బిజినెస్ రూ. 373.43 కోట్లకు చేరుకున్నది. ఈ ఆర్థిక సంవత్సరములో స్థూల లాభం రూ. 3.03 కోట్లు కాగా అందులో రూ. 60.90 లక్షల ఆదాయపు పన్ను చెల్లించగా నికరలాభం రూ. 2.22 కోట్లు ఆర్జించిందని తెలిపారు. ఈ ఆర్థిక సం.లో స్థూల నిరర్థక ఆస్తులు 3.17శాతం మరియు నికర నిరర్థక ఆస్తులు 0.79శాతం ఉన్నదని తెలుపటకు సంతోషిస్తున్నామని అన్నారు. డిపాజిట్ దారులకు రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు డిఐసిజిసి ద్వారా రూ. 5 లక్షల వరకు ఇన్సురెన్స్ సౌకర్యం కలదు. ఈ ఆర్థిక సంవత్సరములో నూతనంగా 4 శాఖలను ప్రారంభించినామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. అవి గోపాలపూర్, మహబూబాబుద్ జనగాం మరియు వద్దేపల్లిలో కలవు. బ్యాంకు స్థాపనకు విశేష కృషి చేసిన వ్యవస్థాపక పాలకవర్గానికి ఆర్గనైజింగ్ ప్రమోటర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు బ్యాంకు వ్యవస్థాపన నుంచి నేటి వరకు తమ సహాయ సహకారాలు అందించి నేటి ప్రగతి కారకులైన వాటాదారులకు ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు వ్యవస్థాపనలో సక్రమ నిర్వహణలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా ప్రభుత్వ సహకార శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ తోట జగన్నాథం, డైరెక్టర్లు వేణుగోపాల్ ముందడ, కూరపాటి చంద్రమౌళి, తోట సంపత్ కుమార్, మహమ్మద్ గౌసుద్దీన్, వోడితల పవన్ కుమార్, బొమ్మినేని పాపిరెడ్డి, పొన్న హరినాథ్, పోలేపాక రవికుమార్, బండారి భార్గవి, మంద స్వప్న, నామినేటెడ్ డైరెక్టర్లు అప్పరాజు రాజేంద్రకుమార్, పుల్లూరి సుధాకర్, బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం సత్యనారాయణ రావు గారు, వరంగల్ డిసిఓ కోదండ రాములు, హన్మకొండ డిసిఓ సంజీవ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అన్నమనేని జగన్మోహన్ రావు, సేల్స్ ఆఫీసర్ కె రవీందర్ మరియు బ్యాంకు గౌరవ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో మాదకద్రవ్యాల కలకలం

**- గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు**

**- అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు - వెంకటాపురం సి.ఐ బండారి కుమార్**

**వెంకటాపురం,జూన్ 29 (ప్రజాజ్యోతి) :** గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదివారం వెంకటాపురం సి.ఐ బండారి కుమార్ పత్రిక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా..ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బీసీ మర్రిగూడెం గ్రామ శివారులో శనివారం సాయంత్రం కొంతమంది వ్యక్తులు గంజాయి తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఆ ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా వెంగళరావు పేట,రంగరాజాపురం, నెలారి పేట,బెస్తగూడెం గ్రామాలకు చెందిన నలుగురు యువకులు అనుమానస్పదంగా కనిపించడంతో పట్టుకుని తనిఖీ చేయగా వారి వద్ద1.186 కేజీల గంజాయి దొరికిందని,దాని విలువ సుమారు రూ.59,300 ఉంటుందని,వీరితోపాటు వెంకటాపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పారిపోవడం జరిగిందని తెలిపారు.ఈ గంజాయిని చత్తిస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో కొనుగోలు చేసి ఇక్కడికి తరలించి అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్లుగా విచారణలో తేలిందని వెంకటాపురం సిఐ బండారి కుమార్ తెలిపారు.పట్టుబడిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు హెచ్చరిక చేశారు.వెంకటాపురం మండలంలోని గ్రామాల ప్రజలు ఎవరైనా గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలు అమ్మినా,కొన్నా,సేవించినా ఇటువంటి కార్యక్రమాలకు సహకరించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వరంగల్ ఆర్యవైశ్య పట్టణ సంఘం, భవనాన్ని కాపాడుకుందాం

**- ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో నినదించిన సంఘ సభ్యులు**

**- సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**






**వరంగల్ సిటీ, జూన్ 29(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని ఆర్యవైశ్య పట్టణ సంఘం ప్రస్తుత కార్యవర్గంపై లెక్కకు మించిన ఆర్థిక అభియోగాలు మరియు నిధుల దుర్వినియోగాలపై ఆదివారం నగరంలోని పట్టణ ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆహ్వాన కమిటీ సభ్యులు గట్టు మహేష్ బాబు, గోరంటల యాదగిరి, మాదంశెట్టి హరిబాబు, పుల్లూరు మధు, అనంతుల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మేళనానికి పెద్ద ఎత్తున ఆర్య వైశ్యులు తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తక్షణమే ఒక అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పూర్తిస్థాయిలో సంఘం ఆర్థిక లెక్కలు పరిశీలించి సభ్యులకు నివేదిక సమర్పించాలని అనంతరం తెలిపారు. వీలైనంత త్వరగా సంఘం ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని సూచించారు. సంఘంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆహ్వాన కమిటీ సభ్యులు గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ గత పాలకవర్గం అధ్యక్షుడు గుండా ప్రకాష్ రావు 13 సంవత్సరాల నుండి సంఘం లెక్కలు చెప్పకుండా, జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఇప్పటివరకు ఎన్నికలు సైతం చేపట్టలేదు. ఎప్పుడు అడిగినా రేపు మాపు అంటూ దాటవేస్తూ కాలం గడుపుతున్నారు. ఇట్టి విషయంపై విసుకు చెందిన సంఘం సభ్యులు ఏకతాటిపైకి వచ్చి పూర్వపు పాలకవర్గాన్ని రద్దుచేసి త్వరలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి ఎన్నికలు జరుపుటకు నిర్ణయించినట్లు తెలిపారు. అందుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేస్తున్నట్లు తెలిపారు. ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు వారి ద్వారా సంఘంలో ఇప్పటివరకు జరిగిన ఆర్థిక కార్యకలాపాలను వెలికి తీసి సభ్యులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. త్వరలో సంఘానికి ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని సంఘంలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభ్యులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎవరు అధైర్య పడనవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య పట్టణ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఉద్యమకారుల దీక్షను జయప్రదం చేయండి

**- టియుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య.**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న శాంతి యుత నిరాహారదీక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టియుఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు చీమ శ్రీనివాస రావు పిలుపుమేరకు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని పది మండలాలకు చెందిన ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమ కారుల కోసం మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.



ప్రతి ఉద్యమ కారుడికి ఎలాంటి షరతులు లేకుండా 250 గజాల ఇంటి అడుగు స్థలం, గుర్తింపు కార్డు,25000 పెన్షన్ స్కీమ్, ప్రత్యేక కార్పొరేషన్,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.ప్రభుత్వ మెడలు వంచైన సరే హామీలను నెరవేర్చుకునే వరకు ఉద్యమకారుల పోరాటం ఆగదని పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి మహిళా మృతి

**చిట్యాల ( ప్రజా జ్యోతి ) జూన్ 29:** మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి (57) ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి (57) ఈనెల 27న తన వ్యక్తిగత పనుల నిమిత్తం రేగొండ మండలంలోని కాకర్లపల్లెకు వెళుతుండగా మార్గమధ్యలో చిట్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చేరుకోగానే ద్విచక్ర వాహనానికి పంది అడ్డు రావడంతో ఆమె కింద పడిపోయింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన చుట్టూ ప్రక్కల వారు ఆమెను చిట్యాల సివిల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగానే ఆమె పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆమెను హన్మకొండ సమీపంలోని ఎన్ఎస్ఆర్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్య అవసర నిమిత్తం ఆదివారం ఉదయం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతురాలికి భర్త రవీందర్ ఉన్నారు.

# ఘనంగా ఏకే విశ్వనాథరెడ్డి 39 వ వర్ధంతి వేడుకలు

**భీమదేవరపల్లి, జూన్ 29 (ప్రజా జ్యోతి)....** ముల్కనూరు సహకార సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఏకే విశ్వనాథరెడ్డి 39వ వర్ధంతి వేడుకలను బ్యాంకు సభ్యులు ఘనంగా ఆదివారం మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, సంఘ ఆవరణలో సంఘ



వ్యవస్థాక అధ్యక్షులు కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి 39వ వర్ధంతి కార్యక్రమము సంఘ అధ్యక్షులు ఎ. ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమములో సంఘ సీనియర్ సభ్యులైన కటకం లక్ష్మీనారాయణ తండ్రి: గోపయ్య, మల్లారం, మాడిశెట్టి తారా బాయి, భర్త: భూమయ్య, కొత్తపల్లిలు పూల మాలలు వేసి నివాళు లు అర్పించినారు, ఆ తరువాత సంఘ అధ్యక్షులు ఎ. ప్రవీణ్ రెడ్డి కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి సంఘ సభ్యులతో వారి ఆత్మకు శాంతి చేకూరుట రెండు నిమిషములు మౌనం పాటించినారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి విశ్వనాథరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా సంఘ సభ్యులు పలువురు మాట్లాడుతూ విశ్వనాథ్ రెడ్డి, సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో సంఘము జనరల్ మేనేజర్ మారుపాటి రాం రెడ్డి, ఉపాధ్యక్షులు కదారి ఆదాం, కార్యవర్గ సభ్యులు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, కంకల భాగ్య, గజ్జి వీరయ్య, అంబాల రాములు, ఈర్ల మూగయ్య, బేల కనుకమ్మ, కంది రవిందర్ రెడ్డి, కర్రె మహేందర్, మంద శ్రీనివాస్, చెప్పల్ల బుచ్చయ్య, గుగ్గోతు బాషు, బొల్లపెల్లి వీరా రెడ్డి, బొల్లంపెల్లి కుమారస్వామి, గనవేన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాసిరెడ్డి వసంత లతోపాటు సభ్యులు, ఉద్యోగులు పాల్గొనినారు.

# ఫర్టిలైజర్ యజమాని పై కేసు నమోదు

**శాయంపేట జూన్ 29 ప్రజా జ్యోతి:** ఫర్టిలైజర్ యజమానిపై కేసు నమోదు చేసిన పోలీసులు, సిఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామంలో ఉండబడిన శ్రీ మల్లిఖార్జున ఎంటర్ ప్రైజెస్ ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపు యజమాని బంక రాజేంద్రప్రసాద్ షాపులో ఆదివారం మండల వ్యవసాయ అధికారి గంగా జమున, నంద్రి యం, పోలీసు సిబ్బందితో కలిసి ఆ యొక్క



షాపులో తనిఖీలు చేయగా 9,600 రూపాయల విలువగల కాలం చెల్లినటువంటి నకిలీ పురుగుల మందులు ఉన్నట్టుగా గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# గొర్రెలు మేకల పెంపకం దారులు ఐక్యం కావాలి

-ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకాపర్లకు 10 లక్షలు ఇవ్వాలి

-జూలై 4న మహాసభ జయప్రదం చేయండి

**భీమదేవరపల్లి ,జూన్ 29 (ప్రజా జ్యోతి)...**
గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యల సాధనకై ఐక్యం కావాలి. జూలై 4న కాజీపేటలోనీ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ 3వ మహాసభ విజయవంతం చేయాలని,కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు ర్యాలీ జరుగుతుందని దీనికి గొల్ల కురుమలు డోలు గజ్జలతో అధిక సంఖ్యలో హాజరై మహాసభను జయప్రదం.చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం గొర్రెలు మేకల పెంపకదారు సంఘం జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ స్థానిక ముల్కనూరు అంబేద్కర్ సెంటర్ వద్ద ఆవిష్కరించారు. అనంతరం జిఎంపిఎస్ మండల అధ్యక్షులు ఆదరి రవి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొర్రెలు మేకల పెంపకం దారులు అనేక సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు .వారి సమస్యలు గొర్లు, మేకలకు మేత నీరు వైద్యం గొర్ల కాపరులకు ఎక్స్గ్రేషియో గొర్లకు ఇన్సూరెన్స్ చదువుకున్న యువతీ యువకులు ఉపాధి అవకాశాలుకల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వాటి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం అని ఆయన అన్నారు. రెండో విడత గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా అమలు చేస్తామని కామారెడ్డి లో జరిగిన బిసి డిక్లరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టోలో 15. 16 పేజి నెంబర్లు 2 లక్షల నగదు బదిలీ అధికారంలోకి వచ్చిన మూడు నెలలలో చేస్తామని హామీ ఇచ్చింది హామీని వెంటనే అమలు చేయాలని లింగయ్య ప్రభుత్వం కోరారు .వివిధ రోగాలతో గొర్లు మేకలు చనిపోతున్నాయి వీరికి ప్రభుత్వం నుండి ఎలాంటి



మందులు అందడం లేదని అన్నారు. సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు వేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు నట్టల మందులు వేయలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం మందులు ఉచితంగా పంపిణీ చేయాలని కడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై 4న జరుగు జిల్లా మహాసభకు సొసైటీ అధ్యక్షులు గొల్ల కురుమలు భారీ సంఖ్యలో హాజరు కావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గద్దె రాజమణి సమ్మయ్య ,మాజీ ఎంపీపీ అనిత రమేష్, మాజీ ఎంపీటీసీ గద్దె సంపత్ , జిఎంపిఎస్ మండల ఉపాధ్యక్షులు పాత పెల్లి సంపత్ , జిఎంపిఎస్ మండల సహాయ కార్యదర్శి కొంగోండ సమ్మయ్య ,కొత్తపెల్లి ఉపసర్పంచ్ మేకల దొంగల కొమురయ్య, మడక ఐలయ్య,గద్దె కుమార్ స్వామి, గూడెల్లి చంద్రయ్య, బండారి మహేందర్, జి ఎం పి ఎస్ మండల కమిటీ సభ్యులు ఎల్లయ్య, గుంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగర్ రామంచ సుమన్‌ను సన్మానించిన డిస్నీల్యాండ్ యాజమాన్యం

**దామెర, జూన్ 29 (ప్రజాజ్యోతి)::**
డిస్నీల్యాండ్ పాఠశాలలో క్రియేటివ్ సండే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులలోని సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రత్యేక ఆకర్షణగా, "తరగతి గదిలో తలరాతను మార్చే గురువులారా" పాటతో ప్రఖ్యాతి గాంచిన గీత రచయిత మరియు గాయకుడు రామంచ సుమన్ గౌరవనీయ అతిథిగా విచ్చేశారు. మేనేజ్మెంట్ తరపున ఆయనను ఆత్మీయంగా సత్కరించి, ఆయన చేత కొన్ని పాటలు పాడించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా స్పందించారు. అతిథి తమ మాటలతో విద్యార్థులను ఉత్సాహపరిచి, వారి ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు కూడా తమ ప్రతిభను బహిర్గతం చేస్తూ నృత్యాలు, పాటలు, మిమిక్రీ వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ దయ్యాల సదయ్య అతిథికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసి ఈ రకమైన పాటలు మరియు కార్యక్రమాలు టీచర్లు మరియు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడతాయని మరియు



వారిలో ఉన్న అంతర్గత శక్తులను వెలికి తీస్తాయని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దయ్యాల మల్లయ్య, రాకేష్ భాను, దినేష్ చందర్, పవన్ కుమార్ లు మరియు విద్యార్థులు, టీచర్స్ పాల్గొనడం జరిగింది.

# విశ్వశాంతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**భీమదేవరపల్లి, జూన్ 29( ప్రజా జ్యోతి):**
ముల్కనూర్ శ్రీ విశ్వశాంతి విద్యాలయం పూర్వ విద్యార్థులు 2010-11 బ్యాచ్కు చెందిన వారు ప్రత్యేకమైన ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గురువుల పట్ల కృతజ్ఞతతో, మిత్ర బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రూపొందించబడింది.గురుః సాక్షాత్ పరబ్రహ్మ అనే భావనతో, గురువుల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ సమావేశం, స్నేహబంధాన్ని గుర్తుచేస్తూ అనుభూతుల నిలయంగా నిలిచింది. మీ చిరునవ్వు తెలిసిన మిత్రుని కన్న, నీ కన్నీళ్ల విలువ తెలిసిన మిత్రుడు మిన్న అనే భావోద్వేగ సందేశం ఈ కార్యక్రమానికి ప్రాణం పోసింది. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మహేందర్, దస్తరి ఉమామహేశ్వర్, చెప్యాల గోపాల్ రెడ్డి, తిరుపతాచారి, అనగాని శ్రీనివాస్,



ఎల్కపల్లి శ్రీనివాస్, మొగిలి, రాములు, ఈశ్వర్, గుడికందుల విజయ్, పద్మ, గీత, జయ, అనిత తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్ కి బాత్ కార్యక్రమం వీక్షించిన బీజేపీ శ్రేణులు




**హసన్ పర్తి, జూన్-29(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ123వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. దేశ అభివృద్ధి, జాతీయ గౌరవం, ప్రజలలో చైతన్యం కలిగించే అంశాలపై ప్రధాని సందేశం ప్రతి కార్యకర్తలో నూతన ఉత్తేజాన్ని నింపిందని తెలిపారు.
కార్యక్రమంలోని ప్రధాని వివరించిన ముఖ్యాంశాలు
1) యోగా ప్రాధాన్యత - ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడంలో యోగా పాత్రను వివరించారు.
2) ట్రాకోమా నిర్మూలన - భారత్‌లో ఈ కంటి వ్యాధి పూర్తిగా నిర్మూలించబడిందని గర్వంగా ప్రకటించారు.
3) ఆధ్యాత్మిక యాత్రలు - సంస్కృతి మరియు వ్యక్తిగత శాంతిని పొందడంలో పుణ్యయాత్రల ప్రాముఖ్యతపై చర్చించారు.
4) ఎమర్జెన్సీ (1975) - ప్రజాస్వామ్యాన్ని హరించిన ఘట్టాన్ని గుర్తు చేస్తూ, న్యాయ వ్యవస్థను అణచివేయాలన్న ప్రయత్నాలను తీవ్రంగా విమర్శించారు. మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయ్ గారి ప్రసంగాల ఆడియోలు వినిపించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు దాసరి రాజు, మేకల హరిశంకర్, తాళ్ల శ్యామ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్ రావు, మండల కార్యదర్శి దాది మధుసూదన్, సీనియర్ నాయకులు మట్టెడు సుమన్, బూత్ అధ్యక్షులు రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నీ చిత్తుగా ఓడించాలి.**

**ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ ఎండి .నయీం**

**రాయపర్తి జూన్ 29 ప్రజా జ్యోతిః**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో



బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ఎంపిటిసిల క్లస్టర్ కోఆర్డినేటర్ ఎండి నయీమ్ అన్నారు. ఆదివారంపాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాలమేరకుఆదివారంరాయపర్తిమండలం,కొండాపురం,గట్టికల్,పానిస్ తండా ఎంపీటీసీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,స్థానిక ప్రజలతో కలిసి,కొండాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి నరేందర్ రావు, గట్టికల్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు సంతోష్,పానిష్ తండా గ్రామపార్టీ అధ్యక్షులు భూక్య పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చిన రాయపర్తి మండల ముఖ్య నాయకులు%ఃద% ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ ఎండి నయీమ్ గ్రామ ఎంపీటీసీ కోఆర్డినేటర్లు ఏనగందుల మురళి,మద్దెలా వెంకన్న,చెవ్వ కాశీనాదం,రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు,ప్రభుత్వంఅందిస్తున్నపథకాలనూఅందరూవినియోగించుకోవాలనికోరారు.ఈకార్యక్రమంలోకాంగ్రెసునాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కానరాని మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణ

**- కాలం చెల్లిన విత్తనాలు పురుగుల మందులు స్వాధీనం పోలీసులు**





**పర్వతగిరి, జూన్ 29 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలం సోమారం పరిధిలోని గుంటూరుపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ లో కాలం చెల్లిన మూడు లక్షల 50 వేల విలువగల విత్తనాలు మరియు పురుగుల మందులను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై ప్రవీణ్ తెలిపారు. స్థానిక సీఐ రాజగోపాల్ మరియు ఎస్సైలు నరేష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరంగల్ సిపి ఆదేశాల మేరకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి నష్టం జరగకూడదని ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే విత్తనాలను ఎరువులను అమ్మాలని రైతులను మోసం చేయాలని చూస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు ఎరువులు కాలం చెల్లిన ఫర్టిలైజర్స్ ను రైతులకు అమ్మారు అనే సమాచారంతో పీడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందని, ఎంతటివారినైనా వదిలిపెట్టేది ఉండదని సిఐ రాజగోపాల్ హెచ్చరించారు. నకిలీ మరియు కాలం చెల్లిన విత్తనాలు ఎరువులు ఎక్కడ ఉన్నా అమ్ముతున్నారని కానీ తెలిస్తే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.

**వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ కొరవడి:**వర్ధన్నపేట నియోజకవర్గానికి మరియు పర్వతగిరి మండలానికి చెందిన వ్యవసాయఅధికారులుకొందరు గత ప్రభుత్వానికి సన్నిహితంగా ఉంటూ ప్రస్తుత ప్రభుత్వాన్ని మచ్చిక చేసుకొని రైతుల సమస్యలపై దృష్టి సారించకుండా పర్వతగిరి మండలం లోని 30కి పైగా ఉన్న ఫెర్టిలైజర్ షాపుల యాజమాన్యాలతో కుమ్మక్కై నెలవారి మామూలు వసూలు చేస్తున్నారని ఆరోపణ కూడా బలంగా వినిపిస్తుంది. ఇదే మండలానికి చెందిన గుంటూరు పల్లి వెంకటేశ్వర ఫెర్టిలైజర్ లోనే మూడు లక్షల 50 వేల కాలం చెల్లిన ఎరువులు విత్తనాలు దొరకడంతో మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ ఎలా ఉందో అని రైతుల వద్ద నుండి ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మండల కేంద్రంలో ఒక ప్రభుత్వ అధికారి రెండు నుండి మూడు సంవత్సరాలు పని చేయాల్సి ఉంటుందని గత ఏడు సంవత్సరాలుగా మండల కేంద్రంలో తిష్ట వేసుకొని కూర్చుని రైతుల సమస్యలను పై దృష్టి సారించకుండా రాజకీయం చేస్తున్నారని కొందరు రైతులు బాహాటంగానే చర్చించుకోవడం గమనార్హం.

# దౌర్జన్యంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**-మనస్థాపనతో పురుగుల మందు సేవించిన తోట యజమాని**

**మరిపెడ,జూన్29(ప్రజాజ్యోతి):**
మామిడి తోట చెట్ల మధ్య ఓ వ్యక్తి రాత్రికి రాత్రే దౌర్జన్యంగా విద్యుత్ స్తంభాలు,తీగల ఏర్పాటు చేశాడు. తెలిసిన తోట యజమాని పురుగుల మందు సేవించి ఆత్మయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మరిపెడ మండలం రాంపురం గ్రామంలో ఇటీవల చేసుకోగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు కుమారుడు రాజా కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... రాంపురం గ్రామానికి చెందిన మామిడి తోట రైతు మాడుగుల ఉపేందర్ కు గ్రామ రెవెన్యూ పరిధిలోని ఐదున్నర ఎకరాల మామిడి తోట కలిగి ఉంది. ఈ తోటపక్కనే గట్టు ఉన్న అదే గ్రామానికి చెందిన చింతపల్లి మల్లయ్య అనే వ్యక్తి మామిడి తోట చెట్ల మధ్య నుంచి తన బోరు మోటర్ కు విద్యుత్ కోసం ఈనెల 19వ తారీఖున కొందరు ప్రైవేటు వ్యక్తుల తో కలిసి అర్ధరాత్రి మూడు స్తంభాలను నిర్మించి తీగలను ఏర్పాటు చేశాడు. దీంతో విషయం తెలిసి తోట వద్దకు వెళ్ళిన యజమాని ఉపేందర్ తీవ్ర మనస్థాపానికి గురై అక్కడే పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు సూర్యాపేటలోని ఓ ఆసుపత్రికి తరలించి ఉపేందర్ కు చికిత్స అందించారు. - మా నాన్న ఆత్మహత్యాయత్నానికి



కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి. విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండా, మాకు తెలియకుండా మామిడి తోట చెట్ల మధ్య ఇంత దౌర్జన్యంగా చింతపల్లి మల్లయ్య అనే వ్యక్తి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశాడని ఆరోపించారు. మా నాన్న మాడుగుల ఉపేందర్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి కారణమైన సదరు వ్యక్తి చింతపల్లి మల్లయ్య పై చర్యలు తీసుకొని, అక్రమంగా మామిడి తోట చెట్ల మధ్య నిర్మించిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఆయన అధికారులను వేడుకున్నాడు. ఈ విషయంపై అదే రోజు అనగా ఈనెల 19వ తారీఖున తానే స్వయంగా వెళ్లి మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కేసులో ఇప్పటివరకు ఎలాంటి పురోహగతి లేదని రాజకుమార్ ఆరోపించారు.

# కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఇంచార్జ్ గా ఈ.వి. శ్రీనివాస్ రావు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 29, (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, భువనగిరి ఇంచార్జ్ ఈ.వి. శ్రీనివాస్ రావు నియమితులైన సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఘులాం అఫ్జల్ బియాబానీ (జనాబ్ ఖుస్రూ



పాషా) సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు బట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అబూ భక్కర్ పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు..అండగా ఉంటా

**-డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు**



**సంగెం,జూన్29,(ప్రజాజ్యోతి):**
ఎల్లవేళలా బీజేపీ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని ఎవరూ కూడా అధైర్యపడొద్దని బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రానికి చెందిన బీజేపీ పార్టీ సంగెం 214 పోలింగ్ బూత్ అధ్యక్షులు స్వాగత్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే కాగా డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి రూపాయలు 37000 ఆర్థికసాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దామెఱుప్పుల చంద్రమౌళి(సి.యం),మాజీ ఎంపిటీసీ దేశినేని యాదగిరిరావు,జిల్లా కార్యదర్శి కూతురు రాజు,అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్,పవన్ సాయి,మాజీ మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామీ,సమ్మిరెడ్డి,గొర్ల కాపరుల సంఘం కన్వీనర్ జక్క చేరాలు యాదవ్,మండల కార్యదర్శి అనిల్,పోలింగ్ బూత్ అధ్యక్షులు ఉమేందర్,బెజంకి రాజు,నాలంచంద్రశేఖర్,బాష్పాక అశోక్,హనుమకొండ స్వామి,రమేష్,దాసరి నరేష్,సారమ్మ,ఓదెల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్, ఫోన్ టాపింగ్ తో బిఆర్ఎస్ పతణానికి నాంది

**టిడిపి మండల అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న**



**పాలకుర్తి జూన్29/ ప్రజా జ్యోతి/**
లిక్కర్ స్కామ్, ఫోన్ టాపింగ్ తో ప్రజాస్వామ్యాన్ని కూనిచేసిన చేసిన బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ లోని మహా న్యూస్ హెడ్ ఆఫీస్ పై దాడిని తెలుగుదేశం మండల కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని వెంకన్న తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో వెంకన్న మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కుమార్తె లిక్కర్ స్కామ్ లో దోపిడీ కుమారుడు ఫోన్ టాపింగ్ లాంటి నిజాలను నిర్భయంగా వినిపించే మీడియాపై దాడిగాని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఆనాడు అధికార మదంతో లిక్కర్ స్కాం, తో దోపిడి రాజకీయ పార్టీల నాయకుల ఫోన్లు టాప్ చేసి ఎక్కడ నిజాలు బయటికి వస్తాయోనని మా బ్రతుకులు ఆగమై జైల్లో చిప్పకూడు తింటామనే భయంతో బిఆర్ఎస్ నాయకులు మహా న్యూస్ పై దాడి చేశారని వారు ఆరోపించారు. ఇలాంటి వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు గ్రామ, మండలాలలో బిఆర్ఎస్ చోటా మోటా నాయకులు రియల్ ఎస్టేట్ దందాతో ప్రభుత్వ భూములు ఆక్రమించి మోసపూరిత దందాలతో ప్రజలను మోసం చేస్తున్నారని వారిని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుగులోతు రమేష్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఘనపురం ఎల్లయ్య టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఉపేందర్ రామ్ రెడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా మా భూమిలో విద్యుత్ స్థంభాలు

**- రెండేళ్లుగా చెబుతున్నా పట్టించుకోవటం లేదు- మనస్తాపంతోనే నా తండ్రి ఆత్మహత్యాయత్నం**

**- బాధిత రైతు కుమారుడు రాజ్ కుమార్**

**మరిపెడ,జూన్ 29(ప్రజా జ్యోతి):** తమ భూమిలో అక్రమంగా విద్యుత్ స్థంభం వేసి,తీయమని ప్రశ్నిస్తే ఫాల్స్ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన బాధిత రైతు కుమారుడు రాజ్ కుమార్ ఆరోపించారు.ఆదివారం రాంపురం గ్రామంలో రాజ్ కుమార్ తన గోడును మిడియా ముఖంగా వెల్లబోసుకున్నారు.రాంపురం గ్రామానికి చెందిన మాదుగుల ఉపేందర్ కు వారసత్వంగా రాంపురం గ్రామ రెవెన్యూ పరిధిలో 5.20ఎకరాల మామిడి తోట సంక్రమించింది.తోటను ఆనుకుని పై గెట్టుకు చింతపల్లి మల్లయ్య అనే రైతు పొలం ఉంది.అయితే మల్లయ్య పొలానికి విద్యుత్ అందుబాటులో లేకపోవటంతో దూరం నుంచి తీసుకురావాలంటే అధిక ఖర్చు అవుతుందని షార్ట్ కట్ అయితే తక్కువ ఖర్చుతో అవుతుందని ఉపేందర్ తోట నుంచి దౌర్జన్యంగా ఈ నెల 18వ తేదీన అర్ధరాత్రి ఎవరు లేని సమయంలో విద్యుత్ స్థంబాలు వేసి కరెంటు తీగలు అమర్చాడు.మర్నాడు స్థంభం తీయాలని ఉపేందర్ చెప్పినా వినకపోవటంతో ఉపేందర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సమయానికి కుటుంబసభ్యులు స్పందించి ఆస్పత్రికి తీసుకెళ్లటంతో ప్రాణాలు నిలిచాయి. అదే కుమారుడు రాజ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించారని, రోజులు గడుస్తున్నా సమస్యకు పరిష్కారం చూపటం లేదన్నారు. ఇప్పటికైనా తన తోటలో అక్రమంగా వేసిన విద్యుత్ స్థంభాలు తీయించాలని,పోలీసు అధికారులు తనకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరుతున్నాడు.



# జడ్పీహెచ్ఎస్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 29:** పూర్వా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో మార్మోగిన గణపురం పాఠశాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1996-1997 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరిగింది.ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ హాజరయ్యారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు తమ తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు విద్యార్థులతో ఉపాధ్యాయులకు ఉన్న జ్ఞాపకాలను విద్యార్థులకు ఉపాధ్యాయులతో ఉన్న జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకోవడం జరిగింది 28 సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా ఒక్క చోట చేరి కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు సునీత, సంధ్య ,అనిత, నిర్మల, జ్యోతి,సంధ్య, కవిత, నిర్మల, సదానందం, కమలాకర్, వెంకన్న, మొగిలి, రవిరాజా, శంకర్, రమేష్,రాజుకుమార్,రవి,శశిధర్,సాంబయ్య,రాము, తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు అభినందనీయం

**- నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ సిటీ, జూన్ 29(ప్రజాజ్యోతి):** ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు అభినందనీయమని నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ%-% (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హంటర్ రోడ్ లోని భద్రకాళి బండ్ లో ఏర్పాటుచేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ (వీధి ఆహార విక్రయాదారుల వంట కళల ప్రదర్శన, అమ్మకం) ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ లో భాగంగా వందరోజుల ప్రణాళిక అమలు కార్యక్రమంలో భాగంగా జూన్ 2 న ప్రారంభించడం జరిగిందని జీడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో భద్రకాళి బండ్ పైన ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం విజయవంతంగా ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. మహిళా సంఘం సభ్యుల ద్వారా పిండి వంటకాలను తయారీ ద్వారా ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగిందని తొలిసారిగా భద్రకాళి బండ్ పైన తదుపరి ఖిలా వరంగల్, ఎనుమాముల ప్రాంతంలో కూడా ఫెస్టివల్ ఏర్పాటు చేయడం 100 రోజులలో మూడు వివిధ ప్రాంతాల్లో మెప్మా ద్వారా కార్యక్రమాల్ని చేపట్టడం జరుగుతుందని మేయర్ అన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని ఇందుకోసం నగరవ్యాప్తంగా మూడు వివిధ ప్రాంతాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మహిళల పేరుపై ఇవ్వడం జరుగుతుందని, పిండి వంటల ఏర్పాటు ద్వారా ఫెస్టివల్ కళకళలాడుతుందని, ప్రజా ప్రతినిధులు అధికారులు కార్పొరేటర్లు అందరూ సహకరించి మిగతా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఫుడ్ ఫెస్టివలను విజయవంతం చేసి ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం వారు ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల వీధి ఆహార పదార్థాలు, వంటకాలను పరిశీలించి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జన్ను షిభారాణి అనిల్ కుమార్, జక్కుల రజిత, గుగులోతు దివ్యవాణి, మరుపల్ల రవి, ఈదురు అరుణ విక్టర్, అదనపు కమిషనర్ జోనా, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి, హెచ్ ఓ రమేష్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిఎంసి రజిత రాణి, టిఎంసి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్(సిఒ)లు తదితరులు పాల్గొన్నారు.

## ఈదుముడి పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ ప్రతినిధి జూన్ 29 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా కాకతీయ యూనివర్సిటీ లో జులై 7 న జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో చలో ఈదుముడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం టీఎంజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర నాయకులు బూర్గుల నాగేందర్, తక్కళ్ళ పల్లి రాజేందర్ లు మాట్లాడుతూ జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి లో అమరవీరుల సంస్మరణ కార్యక్రమ చేపడుతున్న సందర్భంగాఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు రాష్ట్ర%శ్రీ% లో ఉన్న మాదిగ మాదిగ ఉపకులాల జర్నలిస్ట్ లు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్, మైలారపు ప్రేమ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శిలు ఏ కరుణాకర్, సుక్క అశోక్, రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ కోశాధికారి కుమ్మరి ముఖేష్ రాష్ట్ర నాయకులు బొట్ల సదానందం,లంక స్వామి, సిరిసిల్ల అనిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కోడెపాక భాస్కర్ జిల్లా నాయకులు ప్రసాద్, రవిచందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాతం సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన మున్నూరు కాపు సంఘం నేతలు

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 29:**క్యాతం సుధాకర్ మాతృమూర్తి ఖ్యాతం కనకమ్మ పరమపదించిన సందర్భంగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్నూరు కాపు సంఘం నేతలు భూపాలపల్లి జయశంకర్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పెండెలా సంపత్ పటేల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు జంగిలి శ్రీనివాసరావు పటేల్ చిట్యాల మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు జంబుల చంద్రమౌళి పటేల్ భూపాలపల్లి జిల్లా టిఆర్ఎస్ నాయకులు మున్నూరు కాపు ముద్దబిడ్డ కొత్త హరిబాబు పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## బుద్దారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 29 :**ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బుద్దారం గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనాలకు అవసరమైన స్థలాలను ఈడబ్ల్యూఐడీసీ డీఈ రామకృష్ణ, ఏఈ జీవన్ కుమార్, గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పరిశీలించారు. అదేవిధంగా, పాఠశాల ప్రహరీ గోడ పునరుద్ధరణ పనులు, పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు ఇతర మౌలిక వసతుల కల్పనల కొరకు అధికారులతో చర్చించారు. ఇట్టి అన్ని పనులకు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. త్వరలోనే ఇట్టి అన్ని పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. బుద్దారం గ్రామ బస్టాండు సెంటర్లో కొడవటంచ వెళ్లే దారిలో కొత్తగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి పనులకు సంబంధించి అధికారులతో చర్చించారు.



## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**మహాముత్తారం,జూన్ 29. ప్రజాజ్యోతిః**
గడ్డి మందు తాగి వ్యక్తి మరణించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారందొబ్బలపాడు గ్రామానికి చెందిన అజ్మీరా జయరాజు(26) కుటుంబ కలహాలతో మంగళవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ శనివారం అజ్మీరా జయరాజు మరణించారు.మృతుడి అన్న అజ్మీరా రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ రాజయ్య తెలిపారు.

## సిగరెట్లలో గంజాయి నింపుకొని తాగుతున్న యువకులు అరెస్ట్,

**శాయంపేట జూన్ 29 ప్రజా జ్యోతి :**
సిగరెట్లలో గంజాయి నింపుకొని తాగుతున్న యువకులను అరెస్టు చేసిన పోలీసులు, సిఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తహరపూర్ గ్రామ శివారులోనీ గుట్టల వద్ద ఆరుగురు వ్యక్తులు సిగరేట్ల లో గంజాయి నింపుకొని తాగుతున్నారని సమాచారం మేరకు పోలీసులు వారి వద్దకు వెళ్లి ఇద్దరు వ్యక్తులను పట్టుకోగా మిగతా నలుగురు వ్యక్తులు పారిపోవడంతో కొప్పుల గ్రామానికి చెందిన తరాల శ్రావణ్, వరంగల్ బాలాజీ నగర్ కు చెందిన గంధం శివ ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి డ్రగ్ చెకింగ్ కిట్ ద్వారా మూత్ర పరీక్ష జరిపించగా వారు గంజాయి సేవించినట్టుగా నిర్ధారణ కావడంతో ఎస్సై పరమేష్ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని, యువత ఎక్కడైనా గంజాయి సేవించినట్టుగా అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, గంజాయి సేవించిన వారికి డ్రగ్ చెకింగ్ కిట్టు ద్వారా పరీక్షలు జరిపి వారిపై కేసు నమోదు చేసి, చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జగద్గురువుగా శ్రీకృష్ణ పరమాత్మను కొలుద్దాం

**గురుపౌర్ణమిపై ప్రచారం చేస్తున్న హుజురాబాద్ కమిటీ సభ్యులు**




**చిగురుమామిడి, జూన్ 29, (ప్రజాజ్యోతి)**
జగద్గురువుగా బావించి గురుపౌర్ణమి రోజున ఘనంగా పూజలు నిర్వహించా లని ఇందూ జ్ఞాన వేదిక సమితి సభ్యులు తెలియజేశారు. రానున్న గురుపౌర్ణమి పండుగను పురస్కరించుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల గొప్పతనం గురించి ఇంటింటికి దైవ జ్ఞాన ప్రచారం చేయడం జరిగింది. ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడుని జగద్గురువుగా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, గోపికృష్ణ, ప్రియాంక, అద్వితీయ, జ్యోతి, సరిత, తిరుపతి, రాహుల్, శ్రావణ్, సిద్ధార్థ్, సంతోష్, కుమారస్వామి, రాధిక, దైవ జ్ఞాన ప్రచారములో పాల్గొన్నారు.

## కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 29:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాసం ఆదివారం శుక్ల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించగా ఈ కార్యక్రమంలో కోట గుళ్ళు ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్ పరిరక్షణ కమిటీ సభ్యులు రౌతు కిషోర్ కొయ్యల గౌతమ్ గౌడ్, నల్లగొండ రాజు గౌడ్, పాణిగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఎన్నికలకు హైదరాబాద్ తరలి వెళ్లిన మండల నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 29:**
రాష్ట్ర అపెక్స్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మున్నూరు కాపుసంఘం రాష్ట్ర ఎన్నికల కోసం భూపాలపల్లి జయశంకర్ జిల్లా నుండి తరలి వెళ్లిన భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడు పెండెల సంపత్ పటేల్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అందరూ కలిసి రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక కోసం హైదరాబాద్ జలవిహార్ కు తరలి వెళ్లారు మండల అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ పటేల్ పుప్పాల రాజేందర్ పటేల్ జంగిలి శ్రీనివాస్ చంద్రమౌళి పటేల్ సదానందం పటేల్ పింగిడి శంకర్ పటేల్ పటేల్ తదితరులు ఉన్నారు.



# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

- క్షేత్రస్థాయిలో కేడర్‌ను అప్రమత్తం చేస్తున్న అధిష్ఠానం
- నియోజకవర్గాల వారీగా మొదలైన సమావేశాలు
- గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామంటున్న పార్టీ
- ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం

**పెద్దపల్లి :** స్థానిక సమరానికి అధికార కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతోంది. ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా సత్తా చాటి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యకర్తలను పార్టీ పెద్దలు అప్రమత్తం చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏఐసీసీ పరిశీలకులు ఎమ్మెల్యేలతో కలిసి సమావేశాలు నిర్వహిస్తున్నారు. 90 శాతానికి పైగా స్థానాల్లో పార్టీ జెండా ఎగురవేయాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలో 14 మండలాలు, ఒక మున్సిపల్ కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలు ఉన్నాయి. 266 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ఏదాదిన్నర క్రితం ముగియగా, మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాల పదవీ కాలం ఏడాది క్రితం ముగిసింది. మున్సిపాలిటీల పాలక వర్గాల పదవీ కాలం ఈ ఏడాది జనవరి నెలాఖరులో ముగిసింది. అన్నింటి లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్నది. బీసీ రిజర్వేషన్ల వ్యవహారం ఎటూ తేలకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అడుగులు ముందుకు పడడం లేదు. బీసీ కులగుణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి పంపించింది. చట్టపరంగా ఆమోదం పొందకపోయినా పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సత్వరమే నిర్వహించాల ని కొందరు మాజీ సర్పంచ్‌లు కోర్టును ఆశ్రయించారు. ఆ మేరకు హైకోర్టు తుది తీర్పును వెలువరించింది. సెప్టెంబరు నెలాఖరు లోపు స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తిచేయాలని ఆదేశించింది. అయితే బీసీలకు రిజర్వేషన్లపై ఎలా ముందుకు పోవాలని ప్రభుత్వం తర్జనభర్జన పడుతున్నది. ఏదీ ఎలా ఉన్నా కోర్టు ఆదేశాల మేరకు మూడునెలల్లో ఎన్నికలు పూర్తికావడం ఖాయంగా కనబడుతున్నది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరిగితే జనరల్ స్థానాల్లో కూడా బీసీలు, ఎస్సీలు పోటీచేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే స్థానిక ఎన్నికల్లో పోటీలో ఉంటున్నామని అంతర్గతంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఆయావర్గాలను కలుస్తూ తమ మద్దతు కావాలని కోరతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పది, పదిహేను రోజుల్లో రిజర్వేషన్ల విషయమై తేల్చి వరుసగా ఆయా ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నది. ఈక్రమంలో తమ పార్టీ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పార్టీ నాయ కులు, కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నది. నియోజకవర్గాల స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ సన్నద్ధం చేస్తున్నారు. ఆదివారం పెద్దపల్లి నియోజకవర్గస్థాయి సమావేశాలు జరిగాయి. ముందుగా ఏ ఎన్నికలు జరిగినా అందుకు సంసిద్ధంగా ఉండాలని పార్టీ కోసం పనిచేసే వారికి, గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్లు ఇస్తుందని, ఈ పర్యాయమే గాకుండా మరో ఐదేళ్లు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని చెబుతున్నారు. ఈ స్థానిక సంస్థల్లో 90 శాతం స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని చెబుతున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయేలా అధిష్ఠానం పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ క్యాడర్‌ను అప్రమత్తం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల వ్యూహాలు, ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టి స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటితేనే మూడున్నరేళ్ల తర్వాత జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రాగలుగుతుందని పార్టీ నాయకులు క్యాడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు. స్థానికసంస్థల ఎన్నికలు మూడు నెలల్లోగా పూర్తికావడం ఖాయం అని తేలిపోవడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం అవుతున్నారు. పార్టీ టిక్కెట్ల కోసం ఎమ్మెల్యేలను కాకా పడుతున్నారు.